## పాఠము - 45

# కాలాన్ని దూషిస్తే అల్లాహ్‌కు బాధ కలిగించినట్లే

అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఈ విధముగా ఉపదేశించెను: వారు ఇలా అటున్నారు:

وَقَالُوا مَا هِيَ إِلَّا حَيَاتُنَا الدُّنْيَا نَمُوتُ وَنَحْيَا وَمَا يُهْلِكُنَا إِلَّا الدَّهْرُ ۚ وَمَا لَهُم بِذَٰلِكَ مِنْ عِلْمٍ ۖ إِنْ هُمْ إِلَّا يَظُنُّونَ ﴿٢٤﴾

"మన జీవితం కేవలం ఈ ప్రాపంచిక జీవితమే. ఇక్కడే మన మరణం, ఇక్కడే మన జీవితం. మనలను నాశనం చేసేది కాలభ్రమణమే తప్ప మరేదీ కాదు. వాస్తవానికి వారి వద్ద ఈ విషయమునకు సంబంధించి జ్ఞానమేదీ లేదు. కేవలం వారు తమ ఊహలకు లోనైయున్నారు. *(45:24)*

అబూహురైరా (రజి అల్లాహు అన్హు) హదీసె ఖుద్సీలో ఈ విధముగా ఉల్లేఖించెను: ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ విధముగా ఉపదేశించెను: "ఆదం కుమారుడు కాలాన్ని దూషించి నాకు బాధ కలిగిస్తాడు. వాస్తవానికి నేనే కాలాన్ని సృష్టించాను. రాత్రింబవళ్ళను నేనే మార్చేవాడిని" (సహీ బుఖారి). వేరొక హదీసులో ఈ విధముగా పేర్కొనెను: "కాలమును చెడ్డది అని పలకవద్దు. అసలు కాలము అల్లాహ్ కొరకే."

## దీనిలో 4 ప్రకరణములు కలవు

1. కాలాన్ని దూషించుట, చెడ్డది అనుట నిషేధించబడినది.
2. కాలాన్ని చెడ్డది అని పలుకుట అల్లాహ్‌ను బాధపెట్టుట అని ప్రవక్త (సఅసం) తెలిపారు.
3. "ఫఇన్నల్లాహ హువద్దహర్" గురించి ఆలోచించవలెను.
4. కొన్ని సమయాల్లో మానవుడు తనకు తెలియకుండానే కొన్ని తప్పులు పలుకుతుంటాడు.